## 1

# పరిచయం (1 పేతురు)

1 పేతురునందు రెండు మూలాధారములైన చర్చనీయాంశములను కనుగొనగలము. మొదటిది, తమ విశ్వాసానికి మూల్యం చెల్లిస్తున్న క్రైస్తవులను ప్రోత్సహించుచున్నాడు; వీరు శ్రమలో ఉన్నారు. యిట్టి ఆటంకకరమైన స్థితి ముఖ్య విషయానికి ఎంతో దూరంలో లేదు కాని, యిట్టిదానిని మనం 1:6-9, 3:13-17, 4:12-19, మరియు 5:9, 10 వచనములయందు గమనించగలము. రెండవ విషయం అపార్థము చేసుకోలేనిది: "అయితే అన్నిటి అంతము సమీపమైయున్నది. కాగా మీరు స్వస్థబుద్ధిగలవారై, ప్రార్థనలు చేయుటకు మెలకువగా ఉండుడి" (4:7). 1:7 వచనమందు పేతురు చెప్పిన ప్రకారం రెండు విషయాలు మిళితం చేయబడ్డాయి: "మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలిచినదై, యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును, మహిమయు, ఘనతయు కలుగుటకు కారణమగును." పేతురు క్రైస్తవులైన వారికి ఎట్లు శ్రమలను, ఆటంకాలను సమర్థించాలో బోధిస్తు పట్టువిడువకుండా వారికి క్రీస్తు మరల రానున్నాడు, ఆయన ప్రజలు విజయమునొందెదరు అని వారికి జ్ఞాపకం చేస్తున్నాడు.

సువార్తలలోను మరియు అపొస్తలుల కార్యములలోను మనకు పేతురు పరిచితుడైయ్యాడు. కాబట్టి ఆయన పిలువబడ్డ విధానం, శిష్యత్వములో ఆయన తడబాటులను గూర్చి తిరిగి జ్ఞాపకం చేసుకొనవలసిన అవసరం లేదు. (చూడు మత్తయి 4:18-22; 14:22-33; 16:13-23; 17:1-8; 26:31-46, 69-75.) ఎప్పుడైతే పెంతెకొస్తు దినమందు సంఘం స్థాపించ బడిందో అప్పటినుండి పేతురు యొక్క నాయకత్వ లక్షణాలు స్పష్టమైనవిగా కనబడుచున్నవి. అనిశ్చయత్వము శిష్యులను పట్టిపీడిస్తూ ఇబ్బందులకు గురిచేసినప్పుడు, కష్టతరమైన ప్రశ్నలు వారిని భయపెట్టి ముక్కలుగా చీల్చినప్పుడు, క్రైస్తవులు బాధింపబడి చంపబడినప్పుడు, పేతురు ఒక స్థిరమైన స్తంభమువలె, బలమైన దుర్గముగా నిలిచాడు. (చూడు అపొస్తలుల కార్యములు 1:15, 16; 2:14-39; 3:1-26; 4:1-22; 9:32-43; 10:1-48.) అపొస్తలులలో పేతురుకివ్వబడిన నాయకత్వాన్ని బట్టి క్రొత్త నిబంధన గ్రంథములయందు ఆయన రాసినదానికంటే ఎక్కువ భాగమే వ్రాసియుంటాడని ఊహించి ఉంటాము. పేతురు పరిచర్య పరిమాణం యిటు పౌలుతోగాని లేక యోహాను పరిచర్యలతో గాని పోల్చదగినదికాదు. అయితే ఆయన వ్రాసిన రెండు పత్రికలలో క్రీస్తుకు ఆయన ప్రజలకు మధ్య సంబంధాన్ని గూర్చి లోతైన జ్ఞానాన్ని వ్యక్తపరచాడు. యిట్టిది ఎక్కడా గమనించలేము.

ఎందుకు పేతురు ఈ పత్రికను వ్రాసాడు? ఆయన ఉద్దేశించిన క్రైస్తవులు ఎవరు? వారు ఎక్కడ జీవించారు మరియు పేతురు వారి శ్రమలను గూర్చి ఎలా తెలుసుకున్నాడు? ఈ పత్రిక వ్రాసినప్పుడు ఆయన ఎక్కడ ఉన్నారు, అంతేకాక ఆయన ఉన్న పరిస్థితులు ఎటువంటివి? ఈ పత్రిక మనకు సందేశాన్ని అందిస్తుంది. ఎప్పుడైతే మనలను మనం పేతురు జీవించిన మొదటి శతాబ్దపు కాలంలో మరియు ఆయన సంబోధించిన క్రైస్తవులతో మనలను మనము ఉంచుకొంటామో, అప్పుడు మనము ఆ నిరీక్షణతోను, ధైర్యముతో, సంతోషములతోను చేర్చబడతాము.

## పత్రిక వ్రాయబడిన సందర్భము

అపొస్తలుల కార్యములు 1వ అధ్యాయం తరువాత పేతురు ఉపదేశమును మరియు పరిచర్యను గూర్చి కొంత మాత్రమే తెలియపరిచింది. అప్పుడప్పుడు మాత్రమే ఈయనను గూర్చి ప్రస్తావించబడినది. గలతీ పత్రికలో ఆయన అంతియొకయలో ఉండుటను పౌలు చెప్పాడు (గలతీయులకు 2:11), మరియు ఆయన కొరింథీలో ఉండియున్నట్లుగా కనిపిస్తుంది (1 కొరింథీయులకు 1:12). పేతురును గూర్చి చాలా కొద్దిగా మాత్రమే ప్రత్యక్షమైన సమాచారం ఉన్నది, అయినప్పటికి ఒకటి మాత్రం వాస్తవం, పేతురు ఊరకయే ఉండినవాడుకాడు. పౌలుతో పాటు ఆయన సువార్త ప్రయాణములో కొనసాగినట్లు, అభివృద్ధిలో ఉన్నట్లు గమనించగలము. వ్యాప్తి చెందిన ఆయన సువార్త ప్రయాణాలను గూర్చి 1 పేతురు 1:1 వచనములో సంబోధించిన వివరాలలో సూచించబడినవి.

స్పష్టముగా, చూసినట్లయితే క్రీ.శ. 60 మధ్య కాలములో పేతురు, మరియు పౌలు యిద్దరిని బలవంతముగా రోముకు తీసుకెళ్ళారు. క్రీ.శ. 90 మధ్య కాలములో రోములో ఉన్న సంఘంచే కొరింథీలో ఉన్న సంఘానికి పంపబడిన 1 క్లెమెంట్ అని పిలువబడిన పత్రిక, పేతురు, పౌలు యిద్దరు రోములో చనిపోయినట్లుగా సూచిస్తుంది. పౌలు తన చివరి పత్రికైన 2 తిమోతి, రోమునుండి వ్రాసినట్లుగా కనిపిస్తుంది. 1 పేతురు 5:13లో బబులోనును గూర్చి ఉదహరించుట అనేది దాదాపు రచయితకు ఆ పట్టణము పై ఉన్న అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తుంది. ఏమైనప్పటికి, ప్రకటన గ్రంథములో రోమ్ బబులోనుగా పిలువబడింది (ప్రకటన 17:5, 18), ప్రకటన గ్రంథములో సంబోధించిన సంఘాలకే 1 పేతురు పత్రిక కూడ వ్రాయబడింది. బబులోను గూర్చిన ప్రస్తావన పేతురు రోమ్‌లో ఉన్నాడనే సంప్రదాయక నమ్మకాన్ని బలపరస్తుంది. పేతురు క్రీ.శ. 67లో మృత వీరుడైనాడు; బహుశ ఆయన మొదటి పత్రిక ఆయన మరణానికి రెండు సంవత్సరాల ముందు వ్రాయబడినదని అంటారు. ఆ కాలంలో ప్రపంచం పలు మూలలనుండి యాత్రికులు రోముకు వచ్చేవారు. వారిలో కొందరు క్రైస్తవులు, వారినుండి పేతురు ఆసియా సంఘాల అవసరాలను, మరియు యిబ్బందులను తెలిసికొని ఉంటాడు. కాబట్టి, యిదే ఆయనను పత్రిక వ్రాయుటకు పురికొల్పియుండవచ్చును.

## చదువువారి మరియు వారి శ్రమలు

పేతురు మొదటి పత్రిక ఒక విశాలమైన భూభాగమును ఉద్దేశించి వ్రాయబడినది, ముఖ్యముగా చిన్న ఆసియ అంతయు, ఇది ఆధునిక టర్కీ దేశ భూభాగము. మొదటి శతాబ్దపు మధ్య కాలములో 1 పేతురులోని ఐదు ప్రాంతాలు – పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియా, బితునియల – ప్రదేశాలు నాల్గు గొప్ప రోమా ప్రాంతాలుగా ఏర్పడ్డాయి. రోమును స్వాధీనం చేసుకొన్న పొంపి పొంతులోని ఎక్కువ ప్రాంతాన్ని బితునియా ప్రాంతములో కలిపాడు. చిన్న భాగాలు గలతీయ, కప్పదొకియాలకు పంపకము చేయబడినవి. పొంతు – బితునియా కలిసి నల్ల సముద్రపు తీరముగుండా ఆసియ ఉత్తర మరియు పడమరల మీదుగా విస్తరించిన ప్రాంతమును ఏర్పాటు చేసాయి. కప్పదొకియ అనునది అధికంగా తూర్పు భాగమై ఉంది. సుదూరంగా, చేరుటకు సులభ సాధ్యమైనది కాదు. ఉపఖండము యొక్క మధ్యన గలతీయ ఒక గొప్ప భూభాగాన్నే ఏర్పరిచింది. ఆసియా ప్రాంతం ఆ ప్రదేశములో ఒక గొప్ప విలువైన ప్రాంతం. ఇది తూర్పు దిక్కుగా ఆగెయన్ సముద్రపు తూర్పున ఉండి ఎక్కువగా అభివృద్ధి చెందిన

గ్రీకు పట్టణాలతో నిండి ఉంది. క్రీ.శ. 60 మధ్య కాలంలో పొంతు, మరియు కప్పదొకియలవంటి సుదూర తీరాలలో ఉన్నటువంటి సంఘాలు ఎంత బలంగా ఉన్నాయో తెలుసుకోవటం కష్టం. కాగా ఈ రెండు దేశాలనుండి వచ్చిన సందర్శకులు పెంతెకొస్తు దినమందు యెరూషలేములో పేతురు బోధించిన సమయంలో అక్కడ ఉన్నారు (అపొస్తలుల కార్యములు 2:9).

క్రైస్తవులకు మరియు వారు నివసిస్తున్న పెద్దపెద్ద సమాజాలకు మధ్య పోరాటాలు ఎక్కువైనాయి. వారి విశ్వాసము అగ్నిచేత పరీక్షింపబడిందని (1:7) వారికి పేతురు జ్ఞాపకం చేసాడు. మరియు వారనుభవిస్తున్న “అగ్నివంటి అనుభూతి”గా శ్రమను గూర్చి చెప్పాడు (4:12). వారనుభవిస్తున్న శ్రమకు కారణాలను గూర్చి చెప్పటానికి కలిగియున్న వివరణ చాలా తక్కువ. వాటిలో కొన్ని వారి ఇరుగుపొరుగు వారి ద్వారా వచ్చినవి, వీరు అపహాస్యము చేయుటద్వారా వారి జీవితాలను యిబ్బందికరంగా మార్చియున్నారు. బహుశ, వివిధ రకాలైన పక్షపాతము, కఠినత్వము అనేది తరచూ నూతన తత్వజ్ఞానానికి చేర్చబడి క్రైస్తవులను నేరస్థులుగా నిందించుటకు మరియు అధికారుల ముందుకు ఈడ్వబడుటకు దారి తీసాయి. కొంతమంది కొట్టబడిరి; మరికొంతమంది చంపబడిరి. పేతురు వారు అనుభవించిన రక్షణ యొక్క గొప్పతనాన్ని వారికి జ్ఞాపకం చేసాడు (1:2, 9). వారు విమోచింపబడిరి మరియు పవిత్ర పరచబడిరి (1:15, 16, 18, 23). క్రీస్తు మరలా రానైయున్నాడు (1:7, 13; 4:7). బాధల మధ్య సంతోషమునకు, ఆనందమునకు కారణము కలదు (1:8). అన్నింటికంటె ఎక్కువగా, వారిని అవిశ్వాసులు అసహ్యించుకొనుటకు ఎట్టి హేతువును ఇవ్వని వారైయున్నారు (2:12). వారికి చేయబడిన కీడుకు దయను బదులుగా ఇచ్చుచూ (3:9), వారు పరిశుద్ధులును మరియు మంచివారునై ఉండాలి (2:1, 2). చివరికి వారు హింసించబడుట కూడా వారి విశ్వాసాన్ని స్థిరపరచుటకు మరియు క్రీస్తు సర్వమానవాళికి రక్షకుడు అని సాక్షమిచ్చుటకు అవకాశమిచ్చింది (1:7).

---

## 1 పేతురు పత్రిక యొక్క సంక్షిప్త వర్ణన

నీవు ఈ సంక్షిప్త వర్ణనను పరిశీలిస్తుండగా ఒక దానికి మరొక దానితో పరస్పర సంబంధము గల రెండు చర్చనీయాంశములను జ్ఞాపకమందు ఉంచుకో: (1) శ్రమ అనేది క్రైస్తవ జీవితములో ఎదురుచూచిన విషయమే, మరియు (2) ప్రభువు తనవారిని పొందుటకు మరల రానైయున్నాడు.

**వందన వచనములు:** దేవునిచే ఎన్నిక చేయబడిన వారికి పేతురు వ్రాయుట (1:1, 2)

**I. జీవముతో కూడిన నిరీక్షణయందు ఆనందించుడి (1:3-12).**
- A. క్రీస్తు జీవించుచున్నాడు గనుక నిరీక్షణ జీవించుచున్నది (1:3-5).
- B. దుఃఖమందు ఆనందం జీవించుచున్నది (1:6-9).
- C. ప్రవక్తల పరిచర్య ద్వారా ప్రోత్సాహము జీవించుచున్నది (1:10-12).

**II. “నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి” (1:13-25).**
- A. పరిశుద్ధమైన పిల్లలవలె విధేయులగుట (1:13-17).
- B. క్రీస్తు రక్తముచే విమోచింపబడియుండుట (1:18-21).
- C. అక్షయమైన బీజమునుండి పుట్టియుండుట (1:22-25).

**III. సీయోనులో వేసిన రాయియందు విశ్వాసముంచుట (2:1-10).**
- A. క్రొత్తగా జన్మించిన శిశువులకు నిర్మలమైన పాలు (2:1-3).

B. మనుష్యులచే విసర్జింపబడిన రాయి, దేవునిచే ఏర్పరచబడినది (2:4-8).

C. రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును (2:9, 10).

**IV. విధేయులైయుండి దైవభక్తితో కూడిన జీవితమును జీవించుడి (2:11-25).**

A. మిమ్ములను ఎవరూ దూషింపకుండునట్టు దైవభక్తి గల జీవితములు జీవించండి (2:11, 12).

B. యుక్త ప్రవర్తనగలవారై మూర్ఖుల నోరుమూయించండి (2:13-17).

C. ప్రభువు మాదిరిని చూడుము (2:18-25).

**V. వివేకము గలిగినవారైయుండి మిమ్ములను యోగ్యులుగా అలంకరించుకొనుడి (3:1-7).**

A. సాదువైనట్టియు, మరియు మృదువైనట్టియునైన అంతరంగ అలంకారము (3:1-4).

B. పూర్వము దైవభక్తి గల స్త్రీల మాదిరి (3:5, 6).

C. పురుషత్వము యొక్క పరిగణము మరియు సన్మానము (3:7).

**VI. అడుగు ప్రతివారికి ప్రతివాదమిమ్ము (3:8-22).**

A. దూషణకు దీవెనతో సమాధానమిచ్చుట (3:8-12).

B. మంచికొరకైన ఆసక్తితో దుష్టత్వమునకు జవాబిచ్చుట (3:13-17).

C. నిందారోపణలకు క్రీస్తు సిలువ సందేశముతో సమాధానమిచ్చుట (3:18-22).

**VII. అన్నింటిలోను దేవుని మహిమపరచుట (4:1-11).**

A. క్రీస్తు మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి (4:1-3).

B. పోకిరి జీవితాన్ని తిరస్కరించుట (4:4-6).

C. అన్నింటి యొక్క అంతము సమీపమైయున్నదని అర్థం చేసుకొనుట (4:7-11).

**VIII. క్రీస్తు శ్రమలలో పాలివారగుట (4:12-19).**

A. శ్రమలవలన ఆశ్చర్యపడకుడి (4:12-15).

B. ఆయన నామమును ధరించుటకు సిగ్గుపడకుడి (4:16-18).

C. నమ్మకమైన సృష్టికర్తకు మిమ్ములను మీరు అప్పగించుకొనుటకు భయపడకుడి (4:19).

**IX. దీనమనస్సు అను వస్త్రమును ధరించుకొనుడి (5:1-11).**

A. తోటి పెద్దలకు అభ్యర్థన (5:1-4).

B. చింత యావత్తు ప్రభువు మీద వేయుటకు అభ్యర్థన (5:5-7).

C. సహోదరులతో నిలిచియుండుటకు అభ్యర్థన (5:8-11).

**ముగింపు:** వ్యక్తిగత శుభవచనములు (5:12-14)